క్రీడలతో మానసికోల్లాసం

● దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్

విజేతలకు ట్రోఫిని అందజేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), జూన్ 3 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని డీపీఎల్ సీజన్-3 జిల్లా స్థాయి క్రికెట్ టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా విజేతలకు ఆయన బహుమతులను ప్రదానం చేసి మాట్లాడారు. క్రీడాకారులు తమలోని నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని కోరారు. అనంతరం ఆర్గనైజేషన్ టీం సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు సిరాజ్ ఖాన్, జడ్పీటీసీ అరుణాసురేశ్‌గౌడ్, పున్న వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు హన్మంతు వెంకటేశ్ గౌడ్, కిన్నెర హరికృష్ణ, ఎంపీటీసీ వెంకటయ్య, సుజిత్‌యాదవ్, ఉమర్, ముడావత్ సాగర్, బీమ్లానాయక్, యాదయ్య పాల్గొన్నారు.

సామగానితండాలో బొడ్రాయి మహోత్సవం

బొడ్రాయికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 3: మండలంలోని సామగానితండాలో బొడ్రాయి మహోత్సవాన్ని భక్తులు సోమవారం వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని బొడ్రాయికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామంలో పాడిపంటలు వృద్ధి చెంది ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

రైతులు అభివృద్ధితోనే రాష్ట్రం అభివృద్ధి

● డాక్టర్ షేక్ మీరా

కేవీకేలో డ్రోన్‌ను ప్రారంభించిన డాక్టర్ మీరా

త్రిపురారం, జూన్ 3 : రైతుల అభివృద్ధితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఏటీఏఆర్ఐ డైరెక్టర్ షేక్ ఎన్. మీరా అన్నారు. మండలంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం నిర్వహించిన కిసాన్ మేళా వానకాలం పంటల ప్రణాళికపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మట్లాడారు. గిరిజన ఉప ప్రణాళిక పథకం ద్వారా గిరిజనుల్లో వ్యవసాయం ఏ విధంగా చేసుకోవాలి, నేల స్వభావాన్ని బట్టి పంటలను వేసుకోవాలన్న అంశాలపై ఆయన మాట్లాడారు. వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతుల్లో పూర్తి చేసుకోవాలని, వెదజల్లే పద్ధతుల్లో నల్లగొండ దేశంలోనే నంబర్ 1 స్థానంలో ఉందని, దానికి యాంత్రీకరణ పద్ధతిని కూడా జత చేయాలని అన్నారు. జిల్లాలో రైతులు వ్యవసాయంపై మక్కువ ఉందని, భూసార పరీక్షలు చేయడానికి కేవీకేలో ల్యాబ్‌ను ప్రారంభించినట్లు చెప్పారు.

సమగ్ర వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపాలి: డాక్టర్ సుధారాణి

సమగ్ర వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపాలని విస్తరణ సంచాలకులు డాక్టర్ వి.సుధారాణి అన్నారు. రైతులు వరి, పత్తి, కంది లాంటి ప్రధాన పంటలు వేస్తున్న నేపథ్యంలో నీటి కొరత, కూలీల పొదుపును అధిగమిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. జిల్లాలో 5లక్షల ఎకరాల్లో వరి పండుతుందని కేవలం వందల ఎకరాల్లో మాత్రమే అపరాలు పండిస్తున్నారని అన్నారు. అనంతరం కేవీకేకు వచ్చిన బొలేరో, ల్యాబ్‌ను ప్రారంభించారు.డ్రోన్ ద్వారా కలుపు మందు పిచికారీ, వెదజల్లే విధానాన్ని రైతులకు చూపించారు కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మల్లారెడ్డి, ఏడీఆర్ ఆర్ఏఆర్ఎస్ పాలెం డాక్టర్ ఎన్. లింగయ్య, డాక్టర్ ఎన్.లింగయ్య, గడ్డిపల్లి కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరేశ్, శాస్త్రవేత్తలు పల్లవి, రాములమ్మ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కులగణన కమిషన్ ఏర్పాటు చేయాలి

● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

మునుగోడు, జూన్ 3: రాష్ట్రంలో కులగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జా జుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని పలివెలలో ఏర్పాటు సోమవారం చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోడ్ ముగియగానే రాష్ట్రంలో ప్రత్యేకంగా కులగణన కమిషన్‌ను ఏర్పాటుచేసి తక్షణమే కులగణన ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిహార్ తరహాలో రాష్ట్రంలో కూడా కులగణన చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. బీసీ కులగణ సాధించడానికి ప్రభుత్వం మీద పార్టీలకతీతంగా బీసీ సంఘాలు కుల సంఘాలు జేఏసీగా ఏర్పడి పోరాడాలన్నారు. ప్రభుత్వం భర్తీ చేయబోయే నామినేటెడ్ పోస్టుల్లో వైస్ ఛాన్సలర్ పదవుల్లో జనాభా దామాషా ప్ర కారం 50 శాతం కోటా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంఘాల నాయకులు జనగాం రవీందర్‌గౌడ్, పానుగంటి విజయ్‌కుమార్‌గౌడ్, బూడిద మల్లికార్జునయాదవ్, ఈదులకంటి కైలాస్‌గౌడ్, గణం నర్సింహ, కార్తీక్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ దేవరకొండ కొత్త కార్యవర్గం

దేవరకొండరూరల్(దేవరకొండ), జూన్ 3 :లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వస్కుల సత్యనారాయణ, ప్రధానకార్యదర్శిగా సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరి నిరంజన్, లయన్స్‌క్లబ్, డిస్ట్రిక్,జోన్ ఇన్ చార్జిల సమక్షంలోఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విద్య, వైద్యంపై దృష్టి పెట్టి, లయన్స్ క్లబ్ సేవలను, విస్తృత పరుస్తూ, దేవరకొండ లయన్స్ క్లబ్‌ను రాష్ట్రస్థాయిలో ముందంజలో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో చీదెళ్ల వెంకటేశ్వర్లు, గాజుల రాజేశ్, వనం భిక్షమయ్య, పీజే శ్యాంసన్, కొండయ్య, వనం శ్రీనివాసులు, బి.నరేందర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327729-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638

కేసీఆర్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి

● మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జెండాను ఎగురవేసి నినాదం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, నాయకులు

మిర్యాలగూడ, మే 3: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, వచ్చిన తెలంగాణాను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అనేక విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. బీఆర్ఎస్సే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కేవలం కేసీఆర్ వల్లనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి, దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలితాహాతీరాంనాయక్, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు బైరం బుచ్చయ్య, ధనావత్ చిట్టిబాబునాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణాధ్యక్షురాలు పెండ్యాల పద్మ, నాయకులు మట్టపల్లి సైదులుయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఇలియాస్, జొన్నల గడ్డ రంగారెడ్డి, కరీం, పునాటి లక్ష్మీనారాయణ, కోల రామస్వామి, సాధినేని శ్రీనివాస్‌రావు, అయోధ్య, సుబ్బారావు, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, యరమల్ల దినేశ్, ఎండీ.షోయబ్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల లెక్కింపు సజావుగా నిర్వహించాలి

● కేంద్ర ఎన్నికల పరిశీలకులు మనోజ్ కుమార్

దుప్పలపల్లి గోదాంను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు మనోజ్ కుమార్

నల్లగొండ, జూన్ 3: నేడు పట్టణం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న గోదాంలో నిర్వహించనున్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపును సజావుగా, ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా పరిశీలకుడు మనోజ్ కుమార్ మాణిక్ రావు, సూర్యవంశీ అన్నారు. సోమవారం ఆయన కౌంటింగ్ ఎన్నికల పరిశీలకులు ఉపేంద్ర కుమార్‌తో కలిసి స్ట్రాంగ్ రూములను, అలాగే కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. ఓట్ల లెక్కింపునకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందే అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ఓట్ల లెక్కింపునకు సంబంధించిన వివరాలను రౌండ్ల వారీగా మీడియా, ప్రజలకు తెలిసే విధంగా ముఖ్యమైన ప్రాంతాలలో పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే కౌంటింగ్ కేంద్రంలో ఏజెంట్లు, అభ్యర్థులు, సిబ్బంది, కౌంటింగ్ హాల్ ఇన్‌చార్జిలకు సంబంధించిన ఏర్పాట్లు సైతం తనిఖీ చేశారు. కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు ఉన్నారు.

దంచి కొట్టిన వాన

● నైరుతి వర్షాలకు ముందే తుఫాన్‌తో తడిసిన నల్లగొండ
● ఏరువాకకు సిద్ధమవుతున్న రైతులు

నల్లగొండలో జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి కురుస్తున్న వర్షం

నల్లగొండ, జూన్ 3: నైరుతి వర్షాలకు ముందే నల్లగొండ నేలలు వర్షాలతో తడుస్తున్నాయి. పది రోజుల క్రితం అల్పపీడనాలతో జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో వర్షాలు పడగా తుఫాన్ ప్రభావంతో నిన్న ,మొన్న కురిసిన వర్షాలకు అన్నదాతలు వానకాలం సాగుకు సిద్ధం అవుతున్నారు. దుక్కులు దున్నుతూ విత్తనాలు వేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆదివారం సాయంత్రం నుంచి జిల్లా వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో వర్షం పడగా కొన్ని ప్రాంతాల్లో గాలి దుమారంతో చిన్న, చిన్న నష్టాలనే తెచ్చిపెట్టాయి. ఆదివారం చిట్యాలలో 5.4 మిల్లీ మీటర్లు, నార్కట్‌పల్లిలో 12.5, కట్టంగూర్‌లో 40.8, శాలిగౌరారంలో 68.3, నకిరేకల్‌లో 47.8, కేతేపల్లిలో 13.2,తిప్పర్తిలో 50.2, కనగల్‌లో 39.4, అనుములలో 47.9, నిడమనూరులో 28.2, త్రిపురారంలో 39.0, మాడ్గులపల్లిలో 34.5, వేములపల్లిలో 64.1, మిర్యాలగూడలో 58.6, దామరచర్లలో 62.1, అడవిదేవుల పల్లిలో 36.5, తిరుమలగిరి(సాగర్)లో 36.4, పెద్దవూరలో 57.1, చింతపల్లిలో 93.3, గుర్రంపోడులో 115.2, పీఏ పల్లిలో 82.9, నేరేడుగొమ్ములో 0.8, కొండమల్లేపల్లిలో 102.8, దేవరకొండలో 103.8, గుండ్లపల్లిలో 28.5, చందంపేటలో 94.1, మునుగోడులో 26.1, చండూర్‌లో 57.1, గట్టుప్పల్‌లో 26.0, మర్రిగూడలో 43.8, నాంపల్లిలో 58.8 మి.మీ.వర్షం పడింది. మొత్తంగా ఆయా మండలాల్లో 1607.0 మిల్లి మీటర్ల వర్షం పడగా 50.2 మిల్లి మీటర్ల సగటు వర్షం కురిసినట్లు వాతావరణ శాఖ తెలిపింది.

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి : మండల కేంద్రంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో సోమవారం తెల్లవారు జామున భారీ వర్షం కురిసింది. ఆదివారం రాత్రి నుంచి ఉదయం వరకు ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయ మయ్యాయి. గౌరికుంటతండాలో వీధుల గుండా మోకాలకు పైగా వరద నీరు ప్రవహించడంతో దాదాపు 15 ఇండ్లలో చేరడంతో తండా వాసులు రాత్రి మొత్తం జాగారం చేయాల్సి వచ్చింది. ఇక పచ్చర్లబావి కుంటలో వెళ్లాల్సిన వరద నీరు మొత్తం కట్టకు గండి పడడంతో వరద నీరు తండా మీదుగా ప్రవహించడంతో ఇండ్లలోకి నీరు చేరింది. దాంతో తండా వాసులు నానా అవస్థలు పడ్డారు. ముఖ్యంగా తండాలోని రమావత్ కాన్యానాయక్, రాంకోటి ఇండ్లలో వరద నీరు చేరి గృహోపకరణాలు ఫ్రిడ్జ్, కూలర్, బియ్యం, సామగ్రి తడిసింది. కాన్యానాయక్ ఇంట్లో మహిళా సంఘానికి చెందిన దాదాపు రూ.లక్ష పూర్తి తడిశాయి. ఈ విషయం తెలుసుకున్న పలువురు ప్రజా ప్రతినిధులు తండాకు చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్నది వర్షా కాలం కావడంతో వర్షాలు వచ్చినప్పుడు తండాలోకి వరద నీరు రాకుండా ఏర్పడిన గండ్లను పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులకు, ప్రజాప్రతినిధులక కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పస్నూరి యుగేంధర్‌రెడ్డి, అందుగుల ముత్యాలు, రమావత్ కృష్ణ నాయక్, రమావత్ శివనాయక్, పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తగ్గొరికుంటతండాలో ఇండ్లలో చేరిన వరద నీటితో తడిపిపోయిన నగదు

చందంపేటలో భారీ వర్షం

చందంపేట : చందంపేట మండలం పోలేపల్లి, చందంపేట, ముడుదండ్ల, చిత్రియాల, పెద్దమూల, గాగిళ్లాపురం, కాట్రావత్‌తండా, రేకులగడ్డ, యాపలపాయతండా గ్రామాల్లో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. చెరువుల్లో నీరు చేరగా పొలాల్లో కూడా వర్షపు నీరు చేరింది వారం క్రితం కురిసిన వర్షానికి కొందరు రైతులు దుక్కులు దున్నగా తాజా వర్షంతో రైతులు దుక్కులు దున్నుకునే పనిలో నిమగ్నమయ్యారు. విత్తనాల కొనుగోళ్లలో రైతులు బిజీ అయ్యారు.

పాలీసెట్‌లో కొండమల్లేపల్లి విద్యార్థుల ప్రతిభ

బెక్కం పవన్

అటెల్లి శృతి

కొండమల్లేపల్లి, జూన్ 3 : పాలీసెట్ - 2024 ఫలితాల్లో మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు హెచ్ఎం చెరుపల్లి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెక్కం పవన్ 120 మార్కులకు 113 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 149వ ర్యాంకు, అటెల్లి శృతి 99 మార్కులతో 1,345వ ర్యాంకు, దువ్వ ప్రేమ్ చంద్ 76 మార్కులతో 7,291వ ర్యాంకు, కొర్ర నితిన్ 74 మార్కులతో 8,437వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. విద్యార్థులందరికీ పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు కొలనుపాక శ్రీపతిరావు ఆధ్వర్యంలో జూమ్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ పొందారని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు చెరుపల్లి శ్రీనివాస్, గిరి లక్ష్మయ్య, సూర్య, సైదానాయక్, జనార్దన్‌రెడ్డి, సముద్రాల శ్రీనివాస్, జగదీశ్వర్, కొర్ర లోక్యానాయక్, ఉపాధ్యాయులు అభినందించారు.

కంఠమహేశ్వర ఆలయంలో పూజలు

కంఠ మహేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్

గట్టుప్పల్, జూన్ 3 : మండల కేంద్రంలో కంఠమహేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ కంఠమహేశ్వర ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆయనను సన్మానించింది. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, గౌడ సంఘం అధ్యక్షుడు బండారు చంద్రయ్య, టీసీఎస్ అధ్యక్షుడు పెద్దగోని కుమార్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె

తండ్రికి తలకొరివి పెడుతున్న కూతురు ధాత్రిశ్రీ

మాడ్గులపల్లి, జూన్ 3: మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన కట్టా రాజశేఖర్‌రెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. రాజశేఖర్‌రెడ్డి హైదరాబాద్‌లోని పటాన్‌చెరువు గురుకుల కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు.అతడికి కుమారులు లేక పోవడంతో ఉన్న ఒక్క కుమార్తె ధాత్రిశ్రీ తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. ధాత్రి శ్రీ బీటెక్ చదువుతున్నది.

రేపటి నుంచి లక్ష్మీతిరుపతమ్మగోపయ్య స్వామి జాతర

వేములపల్లి, జూన్ 3: రావులపెంట గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీతిరుపతమ్మ గోపయ్యస్వామి వారి జాతరను ఈ నెల 5 నుంచి 7వరకు నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు జిన్న నాగిరెడ్డి, అవిరెండ్ల వేణు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5, 6న ఉమ్మడి జిల్లా స్థాయి మహిళ కోలాట పోటీలు, 6న సుప్రభాత సేవ, మంగళ తోరణాలు, విగ్రహాలకు అభిషేకాలు, 7న అమ్మవారికి బోనాలు, కల్యాణం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధం

త్రిపురారం, జూన్ 3: కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బూర రామచంద్రమ్మ గుడిసె సోమవారం ఉద యం విద్యుదాఘాతంతో దగ్ధమైంది. సుమా రు రూ.50వేల నష్టం జరిగిందని బాధితురా లు తెలిపారు. దగ్ధమైన గుడిసెను ఆర్ఐ, పం చాయతీ కార్యదర్శి మందడి సతీశ్‌రెడ్డి పరిశీలించారు.రామచంద్రమ్మ కుటుంబాన్ని ప్రభు త్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

చందంపేట, జూన్ 3 : వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు పాటించాలని మండల వైద్యాధికారి చందులాల్‌నాయక్ కోరారు. స్థానిక పీహెచ్‌సీ కార్యాలయంలో సోమవారం ఏఎన్ఎం, ఆశ వర్కర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇళ్ల అవాసాల మధ్య నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా, వ్యర్థాలు ఇంటి సమీపంలో ఉండకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. అనారోగ్యానికి గురైతే సమీప వైద్యులను సంప్రదించాలని కోరారు.

తెలంగాణ ఉద్యమకారుడు ఉదయ కృష్ణ మృతి

నివాళులర్పించిన పల్లె రవికుమార్‌గౌడ్

మునుగోడు, జూన్ 3 : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీజేపీ బీసీ మోర్చా నాయకుడు కూరెళ్ల వెంకట ఉదయకృష్ణ ఆదివారం మృతి చెందారు. ఆయన స్వగ్రామం కొరటికల్‌లో ఉదయ్ కృష్ణ పార్థివ దేహాన్ని కల్లు, గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ సందర్శించి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన టీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పోగుల ప్రకాశ్, బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి, బీజేపీ జిల్లా నాయకులు వేదాంతం గోపీనాథ్, కాంగ్రెస్ మండల నాయకుడు సాగర్ల లింగస్వామి, మాజీ మండల అధ్యక్షుడు బొడిగ అశోక్, మాదగోని నరేందర్, పందుల రాజేశ్, మాజీ సర్పంచ్ ఐత గోని బుచ్చయ్య, వరికుప్పల సురేశ్, నరేశ్ చారి, అశోక్ పాల్గొన్నారు.

పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు షురూ

రామగిరి, జూన్ 3: పదోతరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడలో పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్ష కేంద్రాలను డీఈఓ భిక్షపతి పర్యవేక్షించారు. తొలి రోజు జిల్లా వ్యాప్తంగా 590 మంది విద్యార్థులకు 532మంది హాజరుయ్యారు. పరీక్షలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంతోపాటు ప్రత్యేకాధికారులు తనిఖీ చేశారు.

అనాథలకు ప్రవేశ పరీక్ష లేకుండానే గురుకులంలో సీట్లు

● బాలల సంక్షేమ సమితి చైర్మన్ చింత కృష్ణ

మిర్యాలగూడ, జూన్ 3: అనాథ పిల్లలకు ప్రవేశ పరీక్ష లేకుండానే నేరుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో చేర్పిస్తున్నట్లు బాలల సంక్షేమ సమితి (జువైనల్ కోర్టు)జిల్లా చైర్మన్ చింతా కృష్ణ తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో పీఓఐసీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించగా సుమారు 45 మంది పిల్లలు తల్లిదండ్రులు చనిపోయి అమ్మమ్మ, తాతల, మామయ్య వద్ద చదువుకుంటుండగా మరికొంతమంది పాఠశాలల్లో చేరలేదన్నారు. పోషిస్తున్న బంధువులపై భారం పడకుండా అనాథ పిల్లల స్థాయిని బట్టి ఆయా తరగతుల్లో చేర్పించి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ గురుకులాల్లో ఖాళీలు ఉన్నాయో అక్కడ పిల్లలకు చేర్పించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో కొండ వెంకన్న, భాస్కర్, వెంకటరమణ, వెంకన్న, తేజ, విద్య పాల్గొన్నారు.

కల్లేపల్లి బంగారుమైసమ్మ ప్రసాదాల విక్రయ వేలం

దామరచర్ల, జూన్ 3: కల్లేపల్లి గ్రామ బంగారు మైసమ్మ ఆలయం వద్ద ప్రసాదాలు, పూజ సామగ్రి విక్రయానికి ఈనె ల 7న వేలం నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ గుజ్జుల కొండల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1-7-27 నుంచి 30-6-25 వరకు ఏడాది పాటుగా ఆలయం వద్ద కొబ్బరికాయలు, పూలదండలు, లడ్డూ ప్రసాదాలు, నిమ్మకాయలు అమ్ముకునేందుకు, కొబ్బరిచిప్పలు, తలనీలాలు, సేకరించేందుకు, లడ్డూ అమ్ముకునేందుకు రూ.50 వేలు ధరావత్ చెల్లించాలనిసూచించారు.

క్రీడలతో ఉద్యోగావకాశాలు

● జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి మక్బూల్ మహ్మద్

సర్టిఫికెట్లతో క్రీడాకారులు

చిట్యాల, జూన్ 3 : క్రీడలతో ఉన్నత స్థానాలకు చేరుకోవడంతోపాటు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి మక్బూల్ మహ్మద్ అన్నారు. క్రీడా శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో నిర్వహించిన ఉచిత వేసవి హాకీ శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం శిక్షణ శిబిరంలో పాల్గొన్న 70 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. జడ్పీటీసీ సుంకరి ధనమ్మాయాదగిరి, ఎంపీటీసీ పెద్దగోని సత్యం క్రీడాకారులకు సాక్సులు పంపిణీ చేయగా, నర్సింహ అల్పాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో వ్యాయామ క్రీడాకారుడు గంగాపురం రాము, కొండ పరమేశ్, క్రీడాకారులు మర్రి కల్పన, జన్నపాల కిషన్, కొయ్యండి సత్యనారాయణ, సాగర్ల వెంకటేశ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌మృతి.. క్లీనర్‌కు గాయాలు

ప్రమాదానికి గురైన ట్రావెల్స్ బస్సు

చిట్యాల, జూన్ 3 : మండలంలోని గుండ్రాంపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్